క్లుప్తంగా

మహిళల అభ్యున్నతికి కృషి

నిజామాబాద్‌సిటీ: రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తోందని మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకుడు కోనేరు సాయికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో మహిళలను మరింత అభివృద్ధి చేసేందుకు మహిళా సంఘాలకు రూ.లక్షల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువుల విక్రయానికి హైటెక్ సిటీలోని శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మత రాజకీయాలు చేస్తున్న బీజేపీ, ఎంఐఎం


సయ్యద్‌ఖైసర్

నిజామాబాద్‌నాగారం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుంటే.. బీజేపీ, ఎంఐఎం నాయకులు మత రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నాయని కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు సయ్యద్‌ఖైసర్ విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్వింద్ పదేళ్లుగా ఎంపీగా ఉండి మాటలు చెప్పి కాలం వెళ్ల దీస్తున్నారన్నా రు. కేంద్రం నిధులు ఇవ్వకున్నా సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ, ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకు సిలిండర్ తదితర పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయన్నారు. బీజేపీ, ఎంఐఎంలు కలిసిపోయి కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అభివృద్ధిలో, నిధులు తేవడంలో పోటీ పడాలన్నాని హితవు పలికారు.

పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించాలి


మాట్లాడుతున్న ప్రేమ్‌లాల్

నిజామాబాద్ రూరల్: పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని, మాస్ కాపీయింగ్ జరుగకుండా చూడాలని సామాజిక రచయితల సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తగు వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో వేముల శేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి


మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాలకిషన్

సిరికొండ: విద్యార్థులు ఇష్టంగా చదవాలని తెయూ రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జి బాలకిషన్ సూచించారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాల విద్య అనేది జీవితంలో అత్యంత కీలకమైనదన్నారు. విషయ పరిజ్ఞానంతో కూడిన విద్యను పెంపొందించుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని కోరారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి సాల్మన్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ప్రిన్సిపాల్ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ రీజియన్ చైర్మన్‌గా సూర్యభగవాన్


నియామకపత్రం అందుకుంటున్న సూర్యభగవాన్

నిజామాబాద్‌నాగారం: లయన్స్ ఇంటర్నేషనల్ 320–డి కన్వెన్షన్ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. కార్యక్రమంలో నిజామాబాద్ లయన్స్ సహారా క్లబ్‌కు చెందిన చేకూరి ఉదయసూర్యభగవాన్ రీజియన్ చైర్మన్‌గా నియామకం అయ్యారు. గవర్నర్ అమర్‌నాథ్ సూర్యభగవాన్‌కు నియామకపత్రం అందజేశారు. రానున్న రోజుల్లో లయన్స్‌సేవలను పట్టణంలో విస్తృతపరుస్తున్నామని తెలిపారు.

మహిళలే సృష్టికి ఆధారం

- ఇంటర్నేషనల్ ఉమెన్స్‌డేలో వక్తలు
- మహిళలను సన్మానించిన పలు కుల సంఘాల సభ్యులు


జిల్లా పద్మశాలి సంఘంలో మహిళలను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి, నాయకులు

నిజామాబాద్‌నాగారం: మహిళలే సృష్టికి ఆధారమని, వారిని గౌరవించడం అందరి బాధ్యత అని పలువురు వక్తలు అన్నారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పలు కుల, స్వచ్ఛంద సంస్థలు సభ్యులు మహిళలను ఘనంగా సన్మానించారు. పలుచోట్ల కేక్‌లు కట్‌చేసి పంచిపెట్టారు. అతివల గొప్పతనాన్ని పలువురు కొనియాడారు. జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా పద్మాశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళలను జిల్లా సంఘం అధ్యక్షుడు దత్తాత్రి, శ్రీవినాయక పద్మశాలి సంఘం తర్పనెం.59లో మహిళలను సంఘ సభ్యులు సన్మానించారు. మాలమహానాడు జిల్లా కార్యాలయంలో కళాకారులు గోదావరి, స్రవంతి, తన్వి,సావిత్రిలను మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, నగర అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు సన్మానించారు.


శ్రీవినాయక పద్మశాలి సంఘం తర్ప-59లో..


మాలమహానాడు జిల్లా కార్యాలయంలో కళాకారులను సన్మానిస్తున్న విజయ్‌కుమార్, చంద్రశేఖర్

ప్రజలు భక్తిభావంతో మెలగాలి


పిట్లకృష్ణ మహరాజ్‌తో సంఘాల ప్రతినిధులు


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మోపాల్: ప్రజలు భక్తిభావంతో మెలగాలని, సన్మార్గంలో నడిచి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని నందిగుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్లకృష్ణ మహరాజ్ సూచించారు. ఆదివారం నగరశివారులోని బోర్గాం (పి) 5వ డివిజన్‌లో బీరప్ప యూత్, కురుమ కుల సంఘం ఆధ్వర్యంలో ఉమా మహేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్లకృష్ణ మహరాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ పటేల్ కులాచారి, రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, కుల సంఘం పెద్దలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో యజ్ఞం, కలశ పూజ, ఇతర పూజాకార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో బీరప్ప యూత్ కో ఆర్డినేటర్లు జలందర్, దండు శ్రీకాంత్, యాదాల నరేశ్, కురుమ కుల సంఘం పెద్దలు దండు బ్రహ్మం, దాయిని మోహన్, గడ్డం రాజా, సాయిలు, దండు పెద్ద నడ్పి భూమన్న, కామర్స్ శేఖర్, యాదాల అరుణ్, బెండ మోహన్, బెండ లింగన్న, దాయిని రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

సిరికొండ: మండల కేంద్రంలో రెండు కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ప్రారంభించారు. సీసీ రోడ్లకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి నిధులను మంజూరు చేశారని వారు తెలిపారు. కనగందుల వాడలో రూ. 5 లక్షలు, ఒకటో వార్డు బీసీ కాలనీలో రూ. 5 లక్షలతో సీసీ రోడ్లను వేస్తున్నారు. మహిపాల్ తండాలో తాగునీటి కోసం రూ.1.20 లక్షలతో బోరు వేయించారు. కాంగ్రెస్ నాయకులు దేగాం సాయన్న, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్, దిగంబర్, భాస్కర్‌రెడ్డి, రమేశ్, రాజ్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

నందిపేట్: మండల కేంద్రంలోని సాంబయ్య ఆలయంలో ఆదివారం హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు. కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు

వర్గీకరణలో లోపాలు సరిదిద్దాలి


తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

మోపాల్: ఎస్సీ వర్గీకరణలో రాష్ట్ర ప్రభుత్వం లోపాలు సరిదిద్ది అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంధమాల నాగభూషణం మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నాయకులు డప్పులు కొడుతూ తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణలో ఏ, బీ, సీ అని మాత్రమే అని డాక్టర్ షమీమ్ అక్తర్ నివేదిక ఇచ్చారని, ఆ నివేదిక తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. ఏ, బీ, సీ కాకుండా ఏ, బీ, సీ, డీ అని వర్గీకరించి చిన్న కులాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 33 లక్షలు ఉన్న మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం బాధాకరమని, తక్షణమే ప్రభుత్వం మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగలకు ఇచ్చిన 9 శాతం కాకుండా 11 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని కోరారు. కార్యక్రమంలో పెద్దోళ్ల యమున, సంగెం కిష్టయ్య, సాయిలు, గంగారాం, మురళీ, సుధాకర్, రవి, రేణుక, అరవింద్, సంగీత పాల్గొన్నారు.

డిజిటల్ బోధనకు కోనాపూర్ పాఠశాల ఎంపిక


పాఠశాలలో కంప్యూటర్లు

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ ఉన్నత పాఠశాల డిజిటల్ బోధనకు ఎంపికైనట్లు హెచ్‌ఎం చౌడారపు రామ్‌ప్రసాద్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీతో ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా డిజిటల్ బోధన ఉంటుందన్నారు. కంప్యూటర్ ద్వారా ఎఫ్‌ఎల్‌ఎన్ ప్రోగ్రామ్‌లో తెలుగు, ఆంగ్లం, గణితం పాఠ్యాంశాలు నేర్చుకుంటారని వెల్లడించారు. విద్యార్థులకు సులభంగా అర్థమవడమే గాక, తక్కువ సమయంలో నాణ్యతతో కూడిన ఇంటరాక్టివ్ పాఠాలు నేర్చుకుంటారని అన్నారు.

నీలాలో అర్ధరాత్రి తనిఖీ


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

రెంజల్ : ఇసుక, మొరం అక్రమ కట్టడికి తహసీల్దార్ శనివారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండలంలోని నీలా శివారు నుంచి అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు అర్ధరాత్రి రెంజల్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ సిబ్బందితో కలిసి తనిఖీ చేపట్టారు. నీలా పెద్ద వాగుతో పాటు ఖజానా కుంటను సందర్శించారు. ఆదివారం తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. అధికారులు వస్తున్న విషయం తెలుసుకున్న అక్రమార్కులు అప్రమత్తమయ్యారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,800	వెండి(కిలో)	1,01,200
22 క్యారెట్స్	81,400	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	25	50
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 ఛావా(తెలుగు)-11.00.4.40,10.30
ఛావా(హిందీ)-1.45, 7.40

స్క్రీన్-2 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30, 7.30
నారి(తెలుగు)-4.40
రా.. రాజా(తెలుగు)-10.30

స్క్రీన్-3 జిగేల్(తెలుగు)-11.00
కింగ్స్టన్(తెలుగు)-1.30, 7.30
రిటర్న్ ఆఫ్ డ్రాగన్(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఛావా(తెలుగు)-10.00
కింగ్స్టన్(తెలుగు)-1.20, 7.40
రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20, 10.40

స్క్రీన్-2 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15
ఛావా(హిందీ)-1.30, 10.50
సివంగి(తెలుగు)-4.50
ఛావా(తెలుగు)-7.30

స్క్రీన్-3 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25
ఛావా(తెలుగు)-1.35
మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55, 7.50
కింగ్స్టన్(తెలుగు)-10.45

స్క్రీన్-4 నారి(తెలుగు)-10.35
మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10
కోపమా(తెలుగు)-1.30
సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.05, 10.30
రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20

లలితామహల్ సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు
దేవి మజాకా(తెలుగు)
నటరాజ్ రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్
విజయ్ ఛావా (తెలుగు)

ఆదర్శప్రాయుడు రాయల సుభాష్ చంద్రబోస్


జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న ఆకుల పాపయ్య


గడ్కోల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీకి సుదీర్ఘ కాలం పనిచేసిన రాయల సుభాష్ చంద్రబోస్ ఆదర్శప్రాయుడు అని వక్తలు కొనియాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాయల వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ.. రాయల చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశాడని, తాను చివరి వరకు అవినీతికి దూరం ఉంటూ నిజాయితీకి మారు పేరుగా నిలిచాడన్నారు. సమాజంలో దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు మళ్లించాడని కొనియాడారు. వేల్పూరు భూమయ్య మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి తీసుకొచ్చిన నాలుగు చట్టాలను రైతాంగ సుదీర్ఘమైన పోరాటం ద్వారా తిప్పికొట్టామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నయవంచనకు గురిచేసిందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నాయకులు పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, శివకుమార్, అరుణ, లక్ష్మి, అగ్గుచిన్నయ్య, డి సాయిరెడ్డి, జి రమేశ్, గోపాల్, రాధ, సంజన, జె రమేశ్, సాయిలు, మల్లేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: సిరికొండ మండలం గడ్కోల్‌లో రాయల వర్ధంతి సభను సీపీఐఎంఎల్ మాస్‌లైన్, సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీలు వేర్వేరుగా నిర్వహించాయి. రాయల సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రమేశ్, నారాగౌడ్, లింబాద్రి, రమ, రాములు, ఎర్రన్న, బాల్‌రెడ్డి, బాలయ్య, కారల్‌మార్క్స్, భూమేశ్, సంజీవ్, గులాం హుస్సేన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆర్మూర్ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఆదివారం టీజీఎఎన్‌బీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ కోసం రూపొందించిన గోడ ప్రతులను ఏసీపీ ఆవిష్కరించారు. ఆర్మూర్ డివిజన్‌లో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీస్ శాఖ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ: ముప్కాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక భూదేవి ఇండోర్ స్టేడియంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొమ్ముల శ్రీనివాస్, అధ్యక్షుడిగా అనికేశి గంగారాజు, కార్యదర్శిగా గంగుల నవీన్, కోశాధికారిగా చిలుక వినోద్, సహాయ కార్యదర్శిగా ఓజ గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా జక్కుల ప్రవీణ్, పాల్ద వంశీలు ఎన్నికయ్యారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం

పెర్కిట్: రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ మాక్లూర్ మండలం గుంజిలి గ్రామస్తులు ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అంకాపూర్‌లో ఆదివారం అందజేశారు. మాక్లూర్ మండలం గుంజిలిలో ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 3 వరకు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఆహ్వానపత్రికను అందజేస్తున్న గ్రామస్తులు

పదోతరగతి విద్యార్థుల ఇళ్ల సందర్శన


విద్యార్థిని ఇంటి ఎదుట హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వేల్పూర్: వేల్పూర్ మండలం కుకునూర్ హైస్కూలులో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధమవుతున్నారో ఉపాధ్యాయులు ఆదివారం రాత్రి వారి ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 31 మంది విద్యార్థులను హెచ్‌ఎం హరిచరణ్ ఏడు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపునకు ఒక ఉపాధ్యాయుడిని ఇన్‌చార్జిగా నియమించారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు విద్యార్థులకు ఫోన్లు చేసి నిద్రలేపి చదువుకునేలా ప్రోత్సహించడం చేస్తున్నారు. రాత్రి ఏడు నుంచి పది గంటల వరకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటింటికి వెళ్లి వారి తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారో అడిగి తెలుసుకుంటున్నారు. పబ్లిక్ పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులు సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తమ పాఠశాల ఉపాధ్యాయబృందం పనిచేస్తోందని హెచ్‌ఎం పేర్కొన్నారు.

క్రీడాకారుడు అశోక్‌కు సన్మానం


అశోక్‌ను సన్మానిస్తున్న అధికారులు

వేల్పూర్: మండల కేంద్రానికి చెందిన మారథాన్ క్రీడాకారుడు గుగ్గిలం అశోక్‌ను ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా నిర్వహించిన శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. కామరెడ్డిలో రవాణాశాఖ హోంగార్డుగా పనిచేస్తున్న అశోక్ పదేళ్లకు పైగా మారథాన్ పోటీల్లో పాల్గొంటున్నాడు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు ఢిల్లీ, ముంబాయి వంటి అనేక పట్టణాల్లో నిర్వహించిన ఓపెన్ కాంపిటేషన్ 100, 400, 1500 మీటర్ల మారథాన్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎన్నో పతకాలు సాధించాడు. దీంతో అతనిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తించి, ఏసీబీ డీజీపీ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జె పూర్ణచంద్రరావు చేతుల మీదుగా సన్మానించారు. అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.